
Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 20 | హైదరాబాద్ | 11 శుక్రవారం అక్టోబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-




# ఊరూవాడా పూలవనం

ట్యాంక్‌బండ్‌పై వైభవంగా బతుకమ్మ సంబరం

పలు జిల్లాల్లో వేడుకగా సాగిన ఉత్సవాలు






2 లో

## ఇచ్చిన హామీల కోసం రోడ్డెక్కుతున్నారు

రేవంత్ పాలనలో రైతులకు నిద్ర లేదు



5

## ఆప్,బిజెపిల మధ్య మాటల యుద్ధం

బంగళాల కోసం రాజకీయాలు చేయమన్న అతిశి

**న్యూఢిల్లీ,అక్టోబర్10(ఆర్ఎన్ఎ):**

దేశ రాజధాని నగరం దిల్లీలో ఆప్, భాజపా మధ్య మరోసారి మాటల యుద్ధం కొనసాగుతోంది. ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లో దిల్లీ సీఎం అధికారిక నివాసం నుంచి ఆతిశీని బలవంతంగా ఖాళీ చేయించారంటూ ఆప్ చేస్తోన్న ఆరోపణలతో అక్కడి రాజకీయం మరోసారి వేడెక్కింది. తాజాగా సీఎం ఆతిశీ మీడియాతో మాట్లాడుతూ..

05



## ఆదాయా మార్గాలపై దృష్టి పెట్టాలి

మంత్రులతో సమీక్షలో సిఎం సూచన

**హైదరాబాద్,అక్టోబర్10(ఆర్ఎన్ఎ):**



ఆదాయ సమీకరణపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇవాళ తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి వివిధ శాఖల ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఆదాయ సమీకరణాలకు ఉన్న అవకాశాలను సీఎం ఆరా తీశారు. కేసీఆర్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో రూ.7 లక్షల కోట్ల అప్పులు మోపిందని, అప్పటి అప్పులకు వడ్డీలుకట్టేందుకే రాష్ట్ర ఖజానాలో మెజార్టీ వాటా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఓ వైపు ఆదాయ మార్గాలు తగ్గుతుంటే అప్పుల భారం పెరుగుతుంటడంతో ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకు ఈ సమీక్షలో సీఎం చర్చించారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలకు ఎక్కడా ఆర్థిక పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించినట్టు సమాచారం. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల విషయంలో సీఎం ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

## అశ్రునయనాల మధ్య రతన్ టాటా అంత్యక్రియలు

* మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహణ

* అమిత్ షా, సిఎం షిండే, పారిశ్రామిక దిగ్గజాల నివాళి



8 లో

## లావోస్ చేరుకున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,అక్టోబర్10(ఆర్ఎన్ఎ):**

రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ లావోస్ చేరుకున్నారు. లావోస్ ప్రధాని సోనెక్స్ సిఫాండోస్ ఆహ్వానం మేరకు మేరకు లావోస్ చేరుకున్న ప్రధాని రెండు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. ఆసియాన్‌- ఇండియా సమ్మిట్, తూర్పు ఆసియా సదస్సుల్లో ప్రపంచ నేతలతో చర్చల కోసం ఎదురుచూస్తున్నానని ప్రధాని గురువారం ఎక్స్‌లో పేర్కొన్నారు. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో పురోగతిని సమీక్షించడానికి, సహకారం భవిష్యత్తు దిశను రూపొందించడానికి ఆసియన్ నేతలతో చర్చిస్తానని ప్రధాని మోడీ పేర్కొన్నారు.



Title Code : 12280
Email : telanganaveenaofficial@gmail.com
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## రుషితుల్యుడు.. మన రతన్ టాటా !

భారతదేశం నిజంగానే పుణ్యదేశం...ఈ మట్టి మహిమేమో కానీ పలు సందర్భాల్లో పుణ్యపురుషులు ఉద్భవిస్తూనే ఉంటారు. మన అదృష్టం ఏమంటే రతన్ టాటా లాంటి ఓ పుణ్య పురుషుడిని మనతరంలో మనమంతా కళ్లముందు చూశాం. నమంతా ఇప్పుడు రతన్ టాటా అనే ఓ మహానుభావుడిని ప్రత్యక్షంగా చూశాం. ఆయన గురించి తెలుసుకున్నాం. ఆయన చర్యలను గమనించాం. ఆయన దేశం కోసం తపించి.. ఈ దేశ యువతకు మర్గనిర్దేశనం చేసేందుకు పడిన శ్రమను చూశాం. ఓ పారిశ్రామిక దిగ్గజంలా కాకుండా ఈ దేశాన్ని ముందుకు నడిపించే చోదకుడిలా టాటా ఎప్పుడూ ఆలోచించేవారు. ఇతర పారిశ్రామికవేత్తలకు రతన్ టాటా భిన్నం. ఆయన ఆలోచనలు భిన్నం. ఆయన నడవడి భిన్నం. ఆడంబరాలకు ఆయన దూరం. సన్మానాలంటే పెద్దగా ఇష్టం ఉండదు. రతన్ టాటా జీవితమంతా సింప్లిసిటీకి మారు పేరు. ఆయన జీవితాన్ని పరిశీలిస్తే రామాయణంలో జనకుని పాత్ర లాంటి ఎన్నో ఉదాహరణలు దొరుకుతాయి! అలాంటి ఓ మహానుభావుడు టాటా సంస్థను దిగ్గజ సంస్థగా ప్రపంచ వ్యాపార రంగంలో తీర్చి దిద్దారు. అలాగే నిజాయితీగా వ్యాపారం చేశారు. ఉప్ప నుంచి..విమానం వరకు స్పృషించని రంగాలు లేవు. నిజంగా యువతకు ఆయన ఓ రోల్ మోడల్. ఎలా ఎదగాలో..ఎలా మసలు కోవాలో..ఎలా వ్యాపారాన్ని నిజాయితీగా విస్తరించాలో అన్నదానికి కూడా ఆయన రోల్ మాడల్. తన వ్యాపారం కోసం ఏనాడూ రాజకీయ నేతల చుట్టూ తిరిగిన సందర్భాలు లేవు. ఆయన చుట్టే రాజకీయ నేతలు తిరిగి..తమ రాష్ట్రాల్లో వ్యాపారాన్ని పెట్టాలని అర్థించేవారు. రతన్ టాటా మరణంతో భారత దేశ పారిశ్రామిక చరిత్రలో ఒక శకం ముగిసింది! జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య యవనికపై తనదైన ముద్ర వేసిన పారిశ్రామిక వేత్త, ఛైర్మన్ ఎమెరిటస్ ఆఫ్ టాటా సన్స్.. రతన్ నావల్ టాటా (86) ఇక లేరు అన్న విషయం నిజంగానే జీర్ణించుకోలేని వార్త. దేశం కోసం తపించిన ఓ తపస్వి నింగికేగాడు. తన జ్ఞాపకాలను , తన వ్యాపార సామ్రాజ్యాన్ని మనకు వదిలేసి కనిపించని లోకాలకు చేరుకున్నాడు. ఎంతటి పుణ్యం చేసుకుంటే తప్ప ఇంత గొప్ప జన్మ దక్కదు. వంటగదిలో వాడే ఉప్పు నుంచి.. ఆకాశంలో ఎగిరే విమానాల దాకా.. ఎన్నెన్నో ఉత్పత్తులు, సేవలతో భారతీయుల నిత్యజీవితంలో భాగమైన టాటా సామ్రాజ్యాన్ని రెండు దశాబ్దాలపాటు నడిపించిన ఆ పారిశ్రామిక దిగ్గజం.. మరలిరాని లోకాలకు తరలిపోయారు! అత్యంత నిరాడంబరంగా జీవించిన రతన్ టాటా అవివాహితుడు. ముంబయిలోని అత్యంత చిన్న ఇంట్లో ఆయన నివసించేవారు. తన టాటా సెడాన్ కారును ఆయనే నడిపేవారు. ప్రైవసీని ఎక్కువగా ఇష్టపడేవారు. మీడియా ప్రచారానికి దూరంగా ఉండేవారు. తనతోపాటు పుస్తకాలను, సీడీలను, పెంపుడు కుక్కలను ఉంచుకునేవారు. రతన్ టాటా సేవాగుణంలో అత్యున్నతుడు. 1970లలోనే ఆయన సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ ఆసుపత్రి, వైద్య కళాశాలకు శ్రీకారం చుట్టారు. 1991లో ఆయన టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక, టాటా గ్రూప్ సేవా కార్యక్రమాలు కొత్త రూపును సంతరించుకున్నాయి. టాటా ట్రస్టులను మరింతగా విస్తరించారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌ను స్థాపించారు. విద్యా రంగానికి మరింత ప్రోత్సాహమిచ్చారు. దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యానికి అధినేత రతన్‌టాటా. కానీ, ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్టపడతారు. రతన్ టాటా నాయకత్వంలో.. టాటా గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది, జాగ్వార్, ల్యాండ్ రోవర్, కోరస్ స్టీల్ వంటి పెద్ద పెద్ద కంపెనీలను కొనుగోలు చేసింది. ఆయన టాటా కంపెనీని బహుళజాతి కంపెనీగా మార్చారు. సంస్థ విలువను నిలుపుకుంటూనే టాటా గ్రూప్‌ను ప్రపంచ బ్రాండ్‌గా మార్చారు. రతన్ టాటా దాతృత్వానికి పెట్టింది పేరు. టాటా గ్రూప్ సంపదలో అధిక భాగం టాటా ట్రస్ట్‌ల ద్వారా ధార్మిక కార్యక్రమాలకు కేటాయించేవారు. ఆయన ఎల్లప్పుడూ నైతిక వ్యాపార పద్ధతులను పాటిస్తూ.. సామాజిక బాధ్యత తీసుకోవాలని చెబుతుంటారు. రతన్ టాటా ఎప్పుడూ వినూత్నంగా ఆలోచించేవారు. ఆయన తీసుకున్న ఎన్నో సాహసోపేత నిర్ణయాలు సంస్థను ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడ్డాయి. ప్రపంచంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలలో రతన్ టాటా ఒకరు. అయితే ఆయన చెప్పుకో దగ్గ వ్యాపార దిగ్గజాలతో కలసి ఎక్కడా కనిపించే వారు కాదు. ఉప్పు నుంచి ఉక్కు వరకు టాటాలు ప్రవేశించని రంగమే లేదు. ఏ వ్యాపారమైనా నాణ్యతే, నమ్మకమే లక్ష్యంగా అంచెలంచెలుగా ఎదిగిన టాటా గ్రూప్ ప్రస్థానంలో రతన్ టాటా కృషి అసామన్యమైనది. ఆయన దగ్గరుండి వ్యవపారాన్ని నమ్మంతో ముందుకు నడిపించారు. టాటా ఉత్పత్తి అంటే నమ్మకం అన్న భావన కలిగించారు. అది భారతీయుల్లో విడదీయరాని బంధంగా మారింది. అత్యంత సాధారణ జీవితం గడుపుతూనే 6 ఖండాల్లోని వందదేశాల్లో టాటా గ్రూపునకు చెందిన 30 కంపెనీలకు ఆయన నేతృత్వం వహించారు. నిత్య మార్గదర్శ కుడిగా, దాతృత్వశీలిగా, మానవతావాదిగా నిలిచిన రతన్ టాటా.. ప్రపంచంలోనే దిగ్గజ వ్యాపారవేత్తల్లో ఒకరిగా ఎదిగారు. రతన్ టాటా ఎప్పుడూ లాభాల కంటే చిత్తశుద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్ట పడతారు. రతన్ టాటాకు ఉన్న ఈ ప్రత్యేక లక్షణాలే ఆయనను కార్పొరేట్ టైటాన్‌గా నిలబెట్టాయి. కార్ల రంగంలో దిగ్గజ కంపెనీగా నిలబెట్టినా.. సామాన్యులకు కారును అందుబాటులోకి తీసుకుని రావాలని తపించారు. ఆయన తపనలోంచి వచ్చిందే నానో కారు. కేవలం లక్షకే నానో కారును మార్కెట్లో ప్రవేశ పెట్టారు. అలా రతన్ టాటా 2009లో సామాన్యుల కోసం రూ. లక్షకే నానో పేరుతో చీపెస్ట్ కారును మార్కెట్లోకి తీసుకొచ్చారు. ప్రజలపట్ల ఉన్న ప్రేమకు ఇది నిదర్శనంగా చూడాలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గొప్పతనం అంతాఇంతాకాదు. ఆయన మన నేలపై నడయాడిన ఓ రుషితుల్యుడు.

మొదటిపేజీ తరువాయి

# ఊరూవాడా పూలవనం

హైదరాబాద్,అక్టోబర్10(తెలంగాణ వీణ):

తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబురాలు చేసుకున్నారు. మహిళలంతా తీరొక్క పువ్వులతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ సంబురాలతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలు వెలుగులీనాయి. వేలాదిమందితో బతుకమ్మ ర్యాలీ నిర్వహించారు. అలాగే ట్యాంక్ బండ్ పరిసరాలు మహిళల సందడితో కళకళ లాడింది. ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్కలు సంబురాలకు హాజరయ్యారు. వందలాది మంది మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడారు. వేలాది మంది మహిళలతో హనుమకొండ పద్మాక్షి అమ్మవారి గుండం కిక్కిరిసిపోయింది. వికారాబాద్ జిల్లా తాండూరులో మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మ ఆడారు. కరీంనగర్, నల్గొండ, అదిలాబాద్ తదితర జిల్లాల్లో బతుకమ్మ సంబరాలు కోలాహలంగా సాగుతున్నాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ సంబురాలు నేటితో ముగిసాయి. తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. గురువారం చివరి రోజైన సద్దుల బతుకమ్మ కావడంతో తెలంగాణ గల్లీగల్లీ నుంచి హైదరాబాద్ బస్తీల వరకు వేడుకలు ఆకాశాన్ని అంటాయి. ఇటు ట్యాంక్‌బండ్ పరిసరాల్లో మంత్రి సీతక్క సహ పలువురు మహిళ నేతలు, మహిళలు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనగా.. మరోపక్క ఊరూవాడా పూలవనంలా మారిపోయింది. మహిళలు, యువతులు, చిన్నారుల ఆటపాటలతో రాష్ట్ర వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది. అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తున్నాయి. రాష్ట్ర ఆవిర్భావం నుంచే బతుకమ్మ సంబురాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. దీంతోపాటు బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి గౌరవించింది. బతుకమ్మల నిమజ్జనానికి ఊళ్లలో ఉండే చెరువులతో పాటు హైదరాబాద్ వాసులు తమ సమీప నీటి వనరులను ఉపయోగించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాజ్‌భవన్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సతీమణి సుధాదేవ్ పాల్గొన్నారు. గవర్నర్‌గా నియమితులైన తర్వాత తొలిసారి సంబురాలు జరుపుకుంటుండడంతో పూల పండుగ విశిష్టతను అధికారులు గవర్నర్ దంపతులకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మనకు పూర్వీకులు ఇచ్చిన గొప్ప ఆచారం, సంస్కృతీ బతుకమ్మ అన్నారు. భవిష్యత్ తరాలకు ఈ పండుగను అందించడమే మన బాధ్యత అని, చెరువులను కబ్జాలు కాకుండా కాపాడుకుందామని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ రోజు చెరువులు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని, చెరువులకు పూజలు చేసే పండుగ బతుకమ్మ అని, తెలంగాణ అంటేనే చెరువులు అని, బతుకమ్మ చెరువుల్లో నీరు తాగేదని, పొలాలకు నీరు అందించేదని ఆమె తెలిపారు. మన జీవన శైలి చెరువులపై ఆధారపడి ఉందని, హైదరాబాద్‌కు లేక్ సిటీ అని పేరు ఉండేదని, కానీ, ఈ రోజు అవి కనుమరుగు అయిపోయాయని ఆమె తెలిపారు. ఆటలు, పాటలు, బతుకమ్మకు పూజలు ఇది తరతరాలకు అందించాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.
















తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

# అభివృద్ధి పనులతోనే అందరికీ ఆదర్శంగా నిలుస్తారు

## ములుగు మాజీ సర్పంచ్ బాలమ్మ వర్ధంతి వేడుకలో నాయకులు



**తెలంగాణ వీణ ములుగు**

ప్రజా ప్రతినిధులు అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధికి చేసిన పనులే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, అలాంటి నాయకులే అందరికీ ఆదర్శంగా నిలుస్తారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు సలీం, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జుబేర్ పాషా అన్నారు. మండల కేంద్రమైన ములుగుకు చెందిన మాజీ సర్పంచ్ చింతకి%శీ%ది బాలమ్మ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ములుగులో ఆమె విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ములుగు గ్రామాభివృద్ధిలో బాలమ్మ పాత్ర ఎంతో ఉందన్నారు. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించి అందరి మన్ననలు పొందిన మహిళగా నిలిచిందన్నారు. అంతకుముందు ఎన్నో దశాబ్దాలుగా పరిష్కారం కాని అనేక సమస్యలను తీర్చి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజా ప్రతినిధులు పదవుల్లో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. బాలమ్మ సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కౌన్యాల బాల్ రెడ్డి, కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కడపల నరసింహారెడ్డి, మండల రెడ్డి సంఘం అధ్యక్షులు చికెన్ బాల్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు రాజాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి, బాలరాజు, లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కిష్టయ్య, సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోశయ్య, సత్యనారాయణ గౌడ్, మంగలి గాలయ్య, కామునికంతల రాములు, కుతాడి శ్రీనివాస్, యాదగిరి, మహంకాళి, గణేష్, ముత్యాలు, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, చింతకింది కిష్టయ్య, శివ్వులు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైలంపూర్ ప్రభాకర్ గుప్తా, ఆచ్చాయపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

పూలను పూజించే గోప్ప పండుగ బతుకమ్మ వేడులు కేవలం తెలంగాణ ప్రాంతానికి ఎంతో ప్రత్యేకమైనది అని లయన్స్ క్లబ్ 320బి గవర్నర్ లయన్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్లోని కీస్ హైస్కూల్ ఆవరణలో ఘనంగా బతుకమ్మ వేడులకు నిర్వహించారు. ఈ వేడుకలకు రాజేంద్రప్రసాద్ ముఖ్యతిథిగా హాజరై ప్రత్యేకంగా మహిళలందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంగు రంగుల బతుకమ్మలతో మహిళలు తరలి వచ్చి ఈ వేడుకల్లో పాల్గొని ఆడిపాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు దీప్ భట్టాచార్య, మధుమిత, బండారి లత, ప్రతిభ తదితరులున్నారు.




# వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు తార్నాక డివిజన్లోని పలు ప్రాంతాల్లో వైభవంగా నిర్వహిస్తున్నారు. తార్నాక సండే మార్కెట్లో ఏర్పాటు చేసిన అమ్మవారిని బిజేపి జిల్లా కార్యదర్శి వీరన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. లాలాపేటలో సుక్క గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని బిజేపి రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తార్నాక చింతల్లోని అంబేద్కర్ కమ్యునిటీ హాల్ వద్ద యువ సేనా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు భక్తులకు దుర్గాదేవి అవతారంలో దర్శనం ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఆదం సంతోష్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చింతల్ కిట్టు, శ్యామ్, బాలు, కె. శ్రీనివాస్,జె ఎన్ అనీల్ కుమార్, అమర్ నాద్ గౌడ్ తదితరులున్నారు.



# సీతాఫల్మండి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి బీదల బస్తీ లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో బతుకమ్మ దసరా ఉత్సవాలు గంగాపురం కావ్య కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి సంబరాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని సనాతన ధర్మాన్ని కాపాడాలని ప్రజలందరికి ఐక్యమత్యతతో మెలగాలని కావ్య కిషన్ రెడ్డి అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో మీకు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలుప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, నాగేశ్వర్ రెడ్డి, రవి ప్రసాద్, ఆకారం రమేష్,ప్రభు గుప్తా, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, అనిత,అనుష , శ్యామసుందర్, మేకల కీర్తి హర్ష కిరణ్, శారదా మల్లేష్, శోభ రాణి, స్వర్గం భాగ్యమ, నాగరాణి, భానుమతి రామ్,సత్యవతి, భాస్కర్ గిరి, అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, శ్రీధర్, రాము వర్మ, వెంకటేష్ గౌడ్,పోచయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.





# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల కుట్ర చేస్తుంది....

## సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి




**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

ప్రభుత్వం ప్రకటించిన బీసీల సామాజిక, ఆర్థిక సర్వే తెలంగాణ ప్రజల ఆకాంక్షల ను నిరాకరించడమే అవుతుందని సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి ఆరోపించారు మూలయం సింగ్ యాదవ్ రెండవ వర్ధంతి సభలో ప్రొఫెసర్ సింహాద్రి, రాష్ట్ర అధ్యక్షుడు, సమాజ్వాది పార్టీ, తెలంగాణ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం వెనుకబడిన తరగతులకు తీరని అన్యాయం చేస్తుంది. కులగణన ద్వారా ఆర్థిక న్యాయాన్ని, సామాజిక న్యాయాన్ని ఆశించిన బీసీలకు నిరాశే మిగిలిందన్నారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ కూడా బీసీ గణన పేరు మీద బీసీలను మోసం చేయాలని చూసిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి కూడా కులగణనను చేయుటకు నిరాకరిస్తుంది. బహుశా వారు జనగణనలో(క్యాస్ట్ సెన్సెస్) లో ఓబీసీ గణన చేపట్టే అవకాశం ఉన్నది. ముఖ్యమంత్రి ప్రకటించిన బీసీ సర్వే బీసీలను విభజించి వారి మధ్య కొట్లాట పెట్టడమే అని సింహాద్రి అన్నారు. మొదట నుండి కులగనన చేస్తామని కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ చెప్పింది. ప్రభుత్వం వచ్చాక క్యాబినెట్లో నిర్ణయం తీసుకుందన్నారు అసెంబ్లీలో కులగనన కోసం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఇందుకోసం ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. ఇవన్నీ జనవరి నుండి జరుగుతూ వచ్చినయ్. చివరికి కులగణన కాదని బీసీ కులాల సర్వే చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయం వెనుకబడిన తరగతులను పర్మనెంట్ గా అధికారానికి, అభివృద్ధికి, అవకాశాలకు దూరం చేయడమే జరుగుద తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మొదటి నుండి బీసీ మేధావులు, ఉద్యోగులు, ప్రజాసంఘాల, కుల సంఘాల నాయకులు కులగననకై ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇస్తూ ఉద్యమిస్తూ వస్తున్నారు. కులగనన కోసం జనతాదల్లో భాగంగా మూలాయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్, శరత్ యాదవ్ లాంటివారు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి క్యాబినెట్ ద్వారా 1997 లో తీర్మానించినారు. కానీ తదనంతరం ఏర్పడ్డ అటల్ బిహారీ వాజ్పేయి, అద్వానీ ల ప్రభుత్వం కులగనన చేయుటకు నిరాకరించినారు. కులగనన సామాజిక పరివర్తనకు తోడ్పడు తుందని సింహాద్రి అన్నారు. కులాల మధ్య సమానతలను తగ్గించుటకు ఉపయోగ పడుతుందని, పేదరికాన్ని, నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి సరైన ప్రభుత్వ పథకాలను చేపట్టవచ్చని తెలిపారు. వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ పెంపుదల కుల గణన ద్వారానే సాధ్యమవుతుంది. ముఖ్యంగా కోర్టులు ఆశించేది శాస్త్రీయ దృక్పథంతో వెనుకబాటు తనా న్ని నిర్ణయించాలని చెబు తున్నాయి.ఎంతో ప్రాముఖ్యత కలిగిన కులగనను కులరాజకీయ దృక్పథంతో చూడటంతో ఈ అంశానికి సరైన ఆదరణ లభించడం లేదు అని అన్నారు. సామాజిక పరివర్తన శాస్త్రీయ దృక్పథం ద్వారా కులగననను చేసినప్పుడే సాధ్యమవుతుంది. మూలాం సింగ్ యాదవ్ వర్ధంతి సభలో ప్రొఫెసర్ వెంకట్రాజయ్య, మహమ్మద్ వజీద్, ములాయం సింగ్ యాదవ్ యూత్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు మేకల బాలు యాదవ్ల పాల్గొని నివాళులర్పించారు.

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు..

**తెలంగాణవీణ, కీసర**

నాగారం ఎస్ వి నగర్ లోని గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తోన్నారు. మండపంలో నెలకొల్పిన అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు దుర్గామాత అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. గురువారం ఠాకూర్ బాలాజీ సింగ్, మామిడి నవీన్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకర్ శ్రీనివాస్ అపార్ట్మెంట్ సద్దుల బతుకమ్మ వేడుకలు..

**తెలంగాణ వీ/తార్నాక:**

తార్నాకలో శ్రీకర్ శ్రీనివాస్ అపార్ట్మెంట్లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు.. అపార్ట్మెంట్ లోని మహిళలు అందరు కలిసి తీరొక్క పువ్వులతో రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటం,దాండియా ఆడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..



# ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక సండే మార్కెట్లో శ్రీ కనకదుర్గ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ తిరుమల్ వాసు ఫణి యోగి శామెయిల్ మణికంఠ వాళ్లు పెట్టిన అమ్మవారిని దర్శించుకున్న బిజెపి జిల్లా కార్యదర్శి మలికంటి వీరన్న బిజెపి నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# తార్నాక శ్రీకర్ అపార్ట్మెంట్ ఆవరణ లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

తార్నాకలోని శ్రీకర్ శ్రీనివాస్ అపార్ట్మెంట్లో గురువారం సాయంత్రం ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో తయారు చేసిన బతుకమ్మలతో చిన్నారులు మహిళలు పెద్ద సంఖ్యలో చేరి బతుకమ్మ ఆడారు.



# తెలంగాణ అస్తిత్వ పరిమళం



మట్టి తో పేగు బంధాన్ని పెనవేసుకొని
నునివెచ్చని భూ పోరల్లను చీల్చుకొని
అడవిన అమనై
పచ్చధనపు పరిమళాలను కోక వోలె కప్పుకొని
పచ్చ ధనపు పూల మణిహారమై
సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన
అడవి పువ్వులే
తెలంగాణ అస్తిత్వ నాదమై
పల్లె పల్లెనా పూల వనమై
గౌరీ , శక్తి దేవిగా నిన్ను భావించి
అమావాస్య నాడు ఎంగిలి పువ్వై
తీరొక్క పూల పెద్ద ముత్తైదు వుగా
బొడ్డెమ్మగా రూపు దిద్దుకొని
రోజుకోక్క పేరు తో భాసిల్లుతూ
సకల జనుల హృదయాల్లో సుస్థిర స్థానంగా పువ్వు నిలువగా
తెలంగాణ భాష యాసకు పట్టుకొమ్మై
తెలంగాణ అస్తిత్వ ప్రతీకగా
బతుకమ్మ నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది
వేల సంవత్సరాల చరిత్ర కల్గి
మగువుల గళం లో పాట పరవళ్ళు తొక్కుతూ
ఊరు వాడను ఏకం చేస్తూ
ఐక్యమత్య రాగాన్ని ఆలపిస్తూ
బీడు భూముల్లో గట్ల వెంబడి విరబూసిన తంగేడు గునుగు పూల
పౌరుషాన్ని వెలుగెత్తి చాటింది బతుకమ్మే
ఓ బతుకమ్మ బతుకునిచ్చే మాయమ్మవు
నీవే బతుకమ్మ

# బీసీ కాలనీ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

సద్దుల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.యాదగిరిగుట్ట పరిది బీసీ కాలనీ మహిళలు అందరు కలిసి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..



# ఘనంగా ముగిసిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**దుబ్బాక అక్టోబర్ 10 తెలంగాణ వీణ ప్రతినిధి**

దుబ్బాక నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. చిన్న, పెద్ద తేడా లేకుండా మహిళలు అంతా కలిసి ఈ కార్యక్రమంలో అందరు పాల్గొన్నారు. దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామంలోని చిన్నారులు, ఆడపడుచులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పూల పండుగ పాటలు గ్రామ గ్రామానా మారుమ్రోగాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల సద్దుల బతుకమ్మ వరకూ ఆడపడుచులు ఆడి పాడి ఘనంగా చేసుకునే బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక ఉట్టిపడేలా బతుకమ్మ ఉత్సవాలలో ఆడపడుచులు తీరక్క పువ్వుతో బతుకమ్మ, అలంకరించి తమ కోరికలను తీర్చాలని పోయిరా గౌరమ్మ అంటూ చెరువులో నిమజ్జనం చేశారు. రాత్రి వేళల్లో సాగనంపుతారు. రాత్రి వేళల్లో పలు గ్రామాల్లో ప్రధాన కచేరిల వద్ద మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు.



# బోయిన్ పల్లి లో ఘనంగా దాండియా వేడుకలు

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

కంటోన్మెంట్ ఒకటో వార్డు బోయిన్ పల్లి సీనియర్ కాంగ్రెసెస్ నేత ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి దాం డియా, బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్ బాబు, బల్వంత్ రెడ్డి, భాస్కర్, శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# వేర్వేరు ఘటనలలో ఇద్దరు మృతి

**తెలంగాణ వీణ తూప్రాన్ /మనోహరాబాద్ :-**

వేర్వేరు కారణాలతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం పాపన్నపేట మండలం కుర్తివాడ కు చెందిన రవి (40)కూలీపని చేసుకుంటూ జీవిస్తున్నాడు.బుధవారం రాత్రి కాళ్లకల్ సమీపంలోని జాతీయ రహదారి వెంట సైకిల్ పై వెళ్తుండగా పిట్స్ వచ్చి సైకిల్ పై నుండి పడి తీవ్రంగా గాయపడి మృతి చెందాడు,మృతుడి కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు నమోదు చేసి మృతదేహం ను మార్చురికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.మరో ఘటనలో మండల కేంద్రం మనోహరాబాద్ కి చెందిన అబ్దుల్ జమీల్ (33)గత కొన్ని రోజులుగా కుటుంబం తో కలిసి మేడ్చల్ జిల్లా కిసర లో ఉంటూ జీవిస్తున్నాడు. వారం క్రితం తమ గ్రామం మనోహరాబాద్ కి వచ్చి ఉన్నాడు. 7వ తేదిన ఇంటినుండి వెళ్లిన జమీల్ మద్యం మత్తులో ఇంటికి వచ్చి వాంతులు చేసుకోగా ఏమైంది అని కుటుంబ సభ్యులు అడగగా ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తగినట్లు తెలుపడం తో కుటుంబ సభ్యులు వెంటనే తూప్రాన్ ప్రభుత్వ హాస్పటల్ కి తీసుకెళ్లగా మెరగైన చికిత్స కోసం మల్లారెడ్డి హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు మృతుడి సోదరుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు..



# శ్రీ రామ్ నగర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

**తెలంగాణ వీణ/ యాదగిరిగుట్ట:**

సద్దుల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.యాదగిరిగుట్ట పరిది శ్రీ రామ్ నగర్ మహిళలు అందరు కలిసి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు....







# పకృతినే పూజించే పండుగ

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

ఆడబిడ్డలంతా ఆనందోత్సవాలతో జరుపుకునే పండగ బతుకమ్మ...గడిచిన ఎనిమిది రోజులుగాతీరొక్క పూలతో ఎంతో సంబరంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలలో భాగంగా నేడు చివరి రోజు సద్దుల బతుకమ్మను ఆడబిడ్డలంతా ఎంతో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూతెలంగాణ ఆడబిడ్డలందరికీసద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు. రచ్చ శ్రీనివాస్ బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్












# కూకట్ పల్లి ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

గురువారం కూకట్పల్లిలోని సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు ఎమ్మెల్సీ నవీన్ రావు ఇంటి వద్ద కుటుంబ సభ్యులు అత్యంత సుందరంగా బతుకమ్మలను ఏర్పాటు చేశారు. అనంతరం కూకట్పల్లిలోని రామాలయం. హనుమాన్ దేవాలయం వద్ద బతుకమ్మ సంబరాలు ఆడపడుచులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం రంగదాముని చెరువు వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలకు మహిళలు పెద్ద ఎత్తున విచ్చేశారు.. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమాలు బాణాసంచా ఆకట్టుకున్నాయి.. అత్యంత సుందరంగా ఏర్పాటు చేసిన బతుకమ్మలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు ఎమ్మెల్సీ నవీన్ కుమార్..ఎంపీ ఈటెల రాజేందర్ బహుమతులు అందించారు..

# పుట్టిన రోజు శుభాకాంక్షలు




**తెలంగాణ వీణ /యాదగిరిగుట్ట:**

టౌన్ సిఐ రమేష్ పుట్టినరోజు సందర్భంగా శాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపారు అలాగే యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు కృపా కటాక్షాలు ఎల్లవేళలా సీ ఐ రమేశ్ పై ఉండాలని పలువు ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు అంతరం కేక్ కటింగ్ చేశారు .




# నాచారం అన్నపూర్ణ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

**తెలంగాణ వీణ/నాచారం:**

తెలంగాణలో అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ, మహిళలు తొమ్మిది రోజులపాటు తిరొక్క పూలను సేకరించి భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుకుంటారు. తెలంగాణ సాంస్కృతి తెలంగాణ ప్రతీక బతుకమ్మ పండుగ, అటువంటి పండుగ తెలంగాణ సాంప్రదాయం బతుకమ్మ పండుగను అన్నపూర్ణ కాలనీ ఆడపడుచులు దాండియా ఆడుతూ ఆటపాటలతో అంబరాన్ని అంటే సంబరముగా సద్దుల బతుకమ్మను కాలనీల్లో గౌరమ్మ పాటలు పాడుకుంటూ దేవుని పాటలతోఅందరు సంతోషంగాఉండాలని బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర నగర్,అన్నపూర్ణ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.







మొదటిపేజీ తరువాయి

# ఇచ్చిన హామీల కోసం రోడ్డెక్కుతున్నారు

**హైదరాబాద్ (తెలంగాణ వీణ):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్నదాతలను కష్టాలను వెంటాడుతూనే ఉన్నాయి. రేవంత్ పరిపాలనలో రైతు కంటి నిండా నిద్రపోయే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత విద్యుత్ కోసం పోరాటం, రైతుబంధు కోసం పోరాటం, రుణమాఫీ కోసం పోరాటం.. ఇలా అనేక రకాలుగా అన్నదాతలు రోడ్డెక్కుతూనే ఉన్నారు. చివరకు వరద పాలైన పంటలకు నష్ట పరిహారం చెల్లించడంలో కూడా రైతులను రేవంత్ ప్రభుత్వం నిలువునా మోసం చేసింది. వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని.. వంచనతో మళ్లీ రేవంత్ సర్కార్ ముంచిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే.. వేల ఎకరాలకే అరకొర సాయం చేసి చేతులు దులుపుకోవడం అన్యాయం అని మండిపడ్డారు. 4.15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పిన మాటలు.. వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదిక వాస్తవం కాదా..? అని కేటీఆర్ నిలదీశారు. పంట నష్టం అంచనాలను తలకిందులుగా ఎందుకు మార్చేసారు..? ఏకంగా 3 లక్షల 35 వేల ఎకరాలు ఎట్లా ఎగిరిపోయాయి..? 79,574 ఎకరాలకే కంటి తుడుపుగా పరిహారం ఇచ్చి మమ అనిపించడం దారుణం..! అపార నష్టంతో అల్లాడుతున్న రైతుల ఆదుకునే విషయంలోనూ ఉదారంగా వ్యవహరించలేరా..? మానవత్వం ప్రదర్శించలేరా..? 5.20 లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి రాష్ట్రం రిపోర్ట్ ఇచ్చింది నిజం కాదా..? ఇప్పుడు ఇంత భారీ కోతలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. పెట్టిన పెట్టుబడి కొట్టుకుపోయి.. రాళ్లూ ఇసుక మేటలు వేసిన పొలాలను బాగుచేసుకోవడానికి మీరిచ్చే 10 వేలు ఏ మూలకూ సరిపోవు.. మరి అందులోనూ కుదింపులు చేయడం ఏమాత్రం సమంజసం కాదు..! అన్నదాత ఆపదలో వున్నప్పుడు ఆదుకోవడం.. ప్రభుత్వాల బాధ్యత..! ఆ బాధ్యత నుంచి తప్పించుకోకుండా నష్టం వాటిల్లిన ప్రతి ఎకరానికి పరిహారం అందించండి..! రుణమాఫీలో దగా జరిగింది.. రైతు భరోసా జాడా పత్తా లేదు.. వరదలు ముంచెత్తి నష్టాల్లో.. కష్టాల్లో కూరుకుపోయిన రైతులకు అండగా నిలవట్లేదు..! అన్నదాతపై ఎందుకీ వివక్ష..? అని రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు.

మొదటిపేజీ తరువాయి

# ఆప్,బిజెపిల మధ్య మాటల యుద్ధం

దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌ను ఓడించలేమన్న నిరాశతోనే భాజపా ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఎన్నికల్లో భాజపాకు రెండంకెల సీట్లు కూడా రావన్నారు. ఆప్‌ను చీల్చేందుకు గతంలో చేపట్టిన 'ఆపరేషన్ కమలం' విఫలమైందన్న ఆతిశీ.. ఆప్ నేతలను జైళ్లకు పంపినా భాజపాకు ఫలితం దక్కలేదన్నారు. తమ పార్టీ బంగ్లాలు, కార్ల కోసం రాజకీయాలు చేయదని చెప్పారు. అవసరమైతే.. ఆప్ మంత్రులు, ఎమ్మెల్యేలు వీధుల్లోంచి పనిచేసేందుకు సైతం సిద్ధంగానే ఉన్నారన్నారు. ఆతిశీ తన వస్తువులతో నిండిన డబ్బాలు ఉన్నచోట ఫైల్స్‌పై సంతకాలు చేస్తున్న ఫొటోలను ఆప్ సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడంపై భాజపా తప్పుపట్టింది. ఆప్ డ్రామాలు ఆడుతోందని.. ప్రజల్లో సానుభూతి కార్డు ప్లే చేస్తోందని మండిపడుతోంది. ఆప్ నేతలు చెబుతున్నట్లుగా ఎ÷-లాగ్‌స్టాఫ్ రోడ్డులోని బంగ్లా దిల్లీ సీఎం అధికారిక నివాసం కాదని భాజపా దిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ అన్నారు. ఆతిశీకి మథుర రోడ్డులో ఇప్పటికే బంగ్లా ఉందని.. ఆప్ నేతలు చెబుతున్నవి కేవలం ఆరోపణలేనన్నారు. సీఎం దిల్లీ సచివాలయంలో తన పూర్తిస్థాయి కార్యాలయం నుంచే పని చేయాల్సి ఉన్నా.. ఇలా ఖాళీ పె÷-టటెలు ఉన్నచోట్ల ÷ళ్లైపై సంతకాలు చేస్తున్నట్లుగా ఉన్న ఫొటోలను షేర్ చేయడం ద్వారా ఆప్ నేతలు సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని భాజపా నేతలు పేర్కొన్నారు.

# రతన్ టాటాకు చంద్రబాబు నివాళి ఎపి కేబినేట్ ఘనంగా నివాళి

**ముంబై/అమరావతి,అక్టోబర్10(తెలంగాణ వీణ):**

పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాకు ఎపి సిఎం చంద్రబాబు నివాళి అర్పించారు. దిగ్గజ పారిశ్రామికవేత్త, పద్మవిభూషన్ గ్రహీత, టాటా సన్స్ సంస్థ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా భౌతికకాయానికి ఏపీముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ నివాళులర్పించారు. ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్‌లోని పార్థివదేహం ఎదుట పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తోపాటు, గ్రూప్ ఉన్నతాధికారులు, టాటా కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రతన్ టాటా లాంటి మహోన్నతమైన వ్యక్తి ఈ లోకాన్ని వీడిపోవడం తీరని లోటన్నారు. ప్రత్యేక విమానంలో ముంబై వచ్చిన బాబు నేరుగా టాటా భౌతిక కాయం సందర్శించి నివాళి అర్పించారు. అంతకు ముందు సచివాలయలంఓ సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ భేటీ ముగిసింది. అజెండా అంశాలపై చర్చను క్యాబినెట్ వాయిదా వేసింది. రతన్ టాటా మృతికి సంతాపం ప్రకటించింది. భేటీకి ముందు ఆయన చిత్రపటం వద్ద సీఎం చంద్రబాబు, మంత్రులు నివాళి అర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ముంబయికి బయలుదేరారు. రతన్ టాటా పార్థివ దేహానికి వారు నివాళులర్పించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొందరు మాత్రమే తమ అడుగుజాడలు వెళుతూ వెళుతూ ఈ భూమిపై వదిలి వెళతారని, తమ దూరదృష్టి, సమగ్రతలతో రతన్ టాటా అదే చేశారని అన్నారు. మనం కేవలం ఒక గొప్ప వ్యాపారవేత్తనే కాదు గొప్ప మానవతావాదిని కోల్పోయామని, కేవలం పారిశ్రామిక వారసత్వంలోనే కాకుండా ఆయన అందరి హృదయాలను స్పృశించి వెళ్ళారన్నారు. ఆయన పారిశ్రామిక రంగానికి చేసిన సేవ, జాతి నిర్మాణం లోనూ, పరోపకారి గుణంలోనూ తరతారాలలో మార్పును తెచ్చిందని కొనియాడారు. ఆయన గొప్ప వారసత్వాన్ని మనకు వదిలి వెళ్ళారని, టాటా గ్రూప్‌కు, ఆయనను ప్రేమించేవారికి బాధా తప్త హృదయంతో సంతాపం తెలియజేస్తున్నానని సీఎం చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. విలువలు, మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దార్శనికుడు రతన్ టాటా అని మంత్రి లోకేష్ అన్నారు. దేశాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు, ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థలను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన పద్మవిభూషణ్ రతన్ టాటా సేవలు చిరస్మరణీయమని అన్నారు. టాటా గ్రూప్ ఉత్పాదనలు వాడని భారతీయులు ఉండరని, మన దేశంలో ఏ మూల ఏ విపత్తు సంభవించినా భారీ విరాళంతో స్పందించే మానవత్వపు హృదయం రతన్ టాటాదని, నిజాయితీని, నిస్వార్థపరత్వాన్ని టాటా బ్రాండ్‌గా చేసిన రతన్ టాటాకు మరణం లేదని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని అన్నారు. నమ్మకమైన టాటా ఉత్పత్తుల రూపంలో ప్రతి ఇంట్లోనూ మనందరినీ ప్రతిరోజూ చిరునవ్వుతో పలకరిస్తూనే ఉంటారని.. రతన్ టాటా నిరుపమానమైన సేవలను స్మరిస్తూ, అశ్రు నివాళులు అర్పిస్తున్నానని మంత్రి లోకేష్ అన్నారు.ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్‌లో రతన్ టాటా పార్థివ దేహాన్ని ప్రజలు, ప్రముఖుల సందర్శనార్థం ఉంచారు. మధ్యాహ్నం 3.30 గంటలకు అంతిమ యాత్ర ప్రారంభం కానుంది. మహారాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో సాయంత్రం రతన్ టాటా అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ వీణ, హైదరాబాద్... లాలాపేట్**

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్త, అధ్యక్షులు మడిపడగ శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి పందిరి సాంబ శివ రావు గుప్త, కోశాధికారి ఎనిషెట్టి భాస్కర్ పాల్గొని బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లాలాపేట ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఎనిషెట్టి కృష్ణ,కే ఇంద్రయ్య, ఎం రవి ప్రకాష్, ఇంగు వెంకటేశం, పి.ప్రసాద్, ఈ.వెంకటేష్, జి.నగేష్, మహిళా అధ్యక్షురాలు ఏనిశెట్టి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి ఉప్పల లక్ష్మి, కోశాధికారి స్వాతి, ఎం అన్నపూర్ణ, ఎన్. వరలక్ష్మి, ఈ.సుగుణ, ఈ. వీణ, ఎం. అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**


దేవీనవరాత్రి సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం ఎనిమిదో వార్డు తోట ముత్యాలమ్మ అమ్మ వారిని గురువారం బెవేరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువ కప్పి సన్మానించారు. .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రావుల సతీష్, రాహుల్, రాజు, శివతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..తెలంగాణ వీణ / కంటోన్మెంట్



# ప్రత్యేక పూజలో పాల్గొన్న బాలాజీ నగర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్

**తెలంగాణవీణ - కూకట్ పల్లి....**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన దుర్గామాతను బాలాజీ నగర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ కుటుంబ సమేతంగా హాజరై, దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా ఆంజనేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ,దుర్గామాతను ఏర్పాటు చేసి ప్రతిరోజు విశిష్ట పూజా కార్యక్రమాలతో, కూచిపూడి నృత్యాలతో అంగరంగ వైభవంగా, దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అసోసియేషన్ సభ్యులందరికీ సహాయ సహకారాలతో ఇంత వైభవంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించగలుగుతున్నామని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్నా, కృష్ణంరాజు, ఆర్ గోపాల్, సత్యనారాయణ గౌడ్, పాండు గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# నంగునూరులో ఘనంగా సద్దుల బతుకమ్మ

**తెలంగాణవీణ ,నంగునూర్ :**

తెలంగాణలో అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ, మహిళలు తొమ్మిది రోజులపాటు తిరొక్క పూలను సేకరించి భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుకుంటారు. తెలంగాణ సాంస్కృతి తెలంగాణ ప్రతీక బతుకమ్మ పండుగ, అటువంటి పండుగ తెలంగాణ సాంప్రదాయం బతుకమ్మ పండుగను నంగునూరు మండల కేంద్రంలో ఆడపడుచులు ఆటపాటలతో అంబరాన్ని అంటే సంబరముగా సద్దుల బతుకమ్మను వాడవాడలా గౌరమ్మ పాటలు పాడుకుంటూ దేవుని పాటలతోఅందరు సంతోషంగాఉండాలని బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ పార్టీకి చెందిన నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ముగిసిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**దుబ్బాక అక్టోబర్ 10 పతినిధి**

దుబ్బాక నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. చిన్న, పెద్ద తేడా లేకుండా మహిళలు అంతా కలిసి ఈ కార్యక్రమంలో అందరు పాల్గొన్నారు. దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామంలోని చిన్నారులు, ఆడపడుచులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పూల పండుగ పాటలు గ్రామ గ్రామానా మారుమ్రోగాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల సద్దుల బతుకమ్మ వరకూ ఆడపడుచులు ఆడి పాడి ఘనంగా చేసుకునే బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక ఉట్టిపడేలా బతుకమ్మ ఉత్సవాలలో ఆడపడుచులు తీరక్క పువ్వుతో బతుకమ్మ, అలంకరించి తమ కోరికలను తీర్చాలని పోయిరా గౌరమ్మ అంటూ చెరువులో నిమర్జనం చేశారు. రాత్రి వేళల్లో సాగనంపుతారు. రాత్రి వేళల్లో పలు గ్రామాల్లో ప్రధాన కచేరిల వద్ద మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు.



# ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలేజీ కాలని లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

సద్దుల బతుకమ్మ వేడుకలు యాదగిరిగుట్ట ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ లో భారీ సంఖ్యలో మహిళలు తరలివచ్చి చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి





# యాదగిరిశుని కొండపై ఎనిమిదోవ రోజు శరన్నవరాత్రి ఉత్సవాలు..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదాద్రి దేవాలయ అనుబంధ ఆలయం శ్రీ పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు దుర్గాదేవీ అలంకారంలో అమ్మవారి దర్శనం, ప్రాతఃకాల పూజ అర్చనలు పారాయణములు గాయత్రీ జపములు లలిత సహస్రనామార్చన దుర్గాష్టమి పురస్కరించుకొని విశేషంగా చండీ హవనం నిర్వహించారు. మధ్యాహ్న పూజ నీరాజన మంత్రపుష్పములు తీర్థప్రసాద వితరణ చేశారు.సాయంకాలం శ్రీదేవీ నవావరణ పూజ సహస్రనామార్చన నీరాజనం మంత్రపుష్పములు దుర్గా స్వరూప సువాసినీ పూజ భక్తులకు తీర్థ ప్రసాదలు అందజేశారు.





# యాదాద్రి కొండ పైన బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యదగిరిగుట్ట కొండ పైన బతుకమ్మ సంబరాలు మహిళలు ఘనంగా చేసుకున్నారు చివరి రోజు కావడం వల్ల మహిళలు ఎంతో సంతోషంగా పట్టు చీరల తో అభరణాలు ధరించి కళ కళ లడుతూ రంగు రంగు పూవులతో బతుకమ్మలను పేర్చు కొని ఆనందంగా ఆడి పాడి సంబరాలు చేసుకున్నారు





# కేపిహెచ్బీ లోని అమ్మవారి మండపాన్ని సందర్శించిన బండి రమేష్

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

కూకట్ పల్లి లో దసరా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి, సంప్రదాయ బద్ధంగా జరుపుకునే బతుకమ్మ వేడుకల్లో భాగంగా గురువారం సద్దుల బతుకమ్మ లో మహిళలు ఆటలు, కోలాటాలు, నృత్యాలు పూజలు , అన్నదానాలు సంస్కృతి సాంప్రదాయాల కలబోతగా దసరా కోలాహలంగా ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. అందులో భాగంగా కెపిహెచ్బి కాలనీ లో కాంగ్రెస్ నాయకుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో, 12 అడుగుల అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేశారు, గత నవరాత్రుల్లో భాగంగా ఇక్కడ విశేష పూజలు జరుగుతున్నాయి, గురువారం రాత్రి జరిగిన పూజా కార్యక్రమాల్లో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు, మహిళలు ఆడిన దాండియా బతుకమ్మ ఆటలను తిలకించారు, ఈరోజు అమ్మవారు దుర్గమ్మ అవతారంలో కనువిందు చేశారు.





# శ్రీ రామ్ నగర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

శ్రీ రామ్ నగర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..

భారీ సంఖ్యలో మహిళలు తరలివచ్చి చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు..



# బంగ్లాతో ఆఖరి టీ20లో ఆడేదెవరు?

టెస్టు సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్ మరో మ్యాచ్ మిగిలుండగానే బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌ను 2–0తో కైవసం చేసుకుంది. ఢిల్లీ వేదికగా బుధవారం జరిగిన రెండో టీ20లో ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి 86 పరుగుల పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పరుగుల పరంగా బంగ్లాదేశ్‌పై భారత్‌కు ఇదే అతిపెద్ద విజయం. ఇక మూడు టీ20ల సిరీస్‌లో మిగిలిన నామమాత్రపు ఆఖరి మ్యాచ్ హైదరాబాద్ వేదికగా శనివారం జరగనుంది. ఇప్పటికే టీ20 సిరీస్ గెలవడంతో బెంచ్ బలాన్ని పరీక్షించుకోవాలని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆఖరి టీ20లో భారత తుది జట్టులో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. నిరాశపరిచినప్పటికీ బ్యాకప్ ఓపెనర్లు లేకపోవడంతో సంజు శాంసన్, అభిషేక్ శర్మను చివరి టీ20లోనూ కొనసాగించనున్నారు. రెండో టీ20లో సంచలన ప్రదర్శన చేసిన యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డిను కూడా జట్టులో కంటిన్యూ చేయనున్నారు. అయితే స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యకు విశ్రాంతి ఇవ్వాలని భావిస్తున్నారు. ఢిల్లీ మ్యాచ్‌లో హార్దిక్ కేవలం బ్యాటింగ్ మాత్రమే చేశాడు. అతనితో సూర్య బౌలింగ్ చేయించలేదు. కాగా, హార్దిక్ పాండ్య స్థానంలో స్పెషలిస్ట్ బ్యాటర్, తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ క్రమంలో ఉప్పల్



స్టేడియంలో జరిగే ఆఖరి టీ20 మ్యాచ్‌లో ఇద్దరు తెలుగు ప్లేయర్లు భారత్ తరపున బరిలోకి దిగనున్నారు. అలాగే మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి స్థానంలో రవి బిష్ణోయ్ తిరిగి జట్టులోకి రానున్నాడు. మూడేళ్ల తర్వాత వరుణ్ భారత జట్టుకు ఎంపికవ్వడంతో తొలి రెండు మ్యాచ్‌ల్లో రవి బెంచ్‌కే పరిమితమయ్యాడు. మరోవైపు ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్‌కు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. దీంతో హర్షిత్ రాణా అరంగేట్రం చేయనున్నాడు. వాస్తవానికి శ్రీలంక సిరీస్ నుంచి బెంచ్‌కే పరిమితమవుతున్న హర్షిత్ ఇప్పటికే టీమిండియా జెర్సీ ధరించాల్సి ఉంది. కానీ ఈ కేకేఆర్ బౌలర్ హర్షిత్‌కు కెప్టెన్ సూర్య–కోచ్ గంభీర్ తుదిజట్టులో ఛాన్స్ ఇవ్వలేదు. ఉప్పల్ మ్యాచ్‌లోనూ హర్షిత్‌కు అవకాశం రాకపోతే.. ఈ కుర్రాడిని కేకేఆర్ రూ.4 కోట్లు తక్కువ ధరకే రిటైన్ చేసుకోవచ్చు. లేదంటే రూ.11 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది.బంగ్లాదేశ్‌తో ఆఖరి టీ20 ఆడే భారత జట్టు (అంచనా)సంజు శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), నితీశ్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మ, రియాన్ పరాగ్, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, మయాంక్ యాదవ్, అర్షదీప్ సింగ్/హర్షిత్ రాణా.భారత జట్టు:సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్య, రింకూ సింగ్, తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, జితేశ్ శర్మ, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, నితీశ్ కుమార్ రెడ్డి, మయాంక్ యాదవ్.

# 'స్వేచ్ఛగా ఆడు, ప్రతి బాల్ హిట్టింగ్ చెయ్యి

## రింకూ సింగ్ కు కోచ్ గౌతమ్ గంభీర్ సలహా



మరో మ్యాచ్ మిగిలుండగానే బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌ను భారత్ 2–0తో కైవసం చేసుకుంది. ఢిల్లీ వేదికగా బుధవారం జరిగిన రెండో టీ20లో ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి 86 పరుగుల పరుగుల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. పరుగుల పరంగా బంగ్లాదేశ్‌పై భారత్‌కు ఇదే అతిపెద్ద విజయం. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 221 పరుగుల భారీస్కోర్ చేసింది. అయితే భారత్ ఓ దశలో 43 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన రింకూ సింగ్(53బీ 29 బంతుల్లో, 5 ఫోర్లు, 3 సిక్సర్లు).. యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి(74బీ 34 బంతుల్లో, 4 ఫోర్లు, 7 సిక్సర్లు)తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 108 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఆఖర్లో హార్దిక్ పాండ్య (32బీ 19 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడటంతో భారత్ భారీ స్కోరు చేసింది. బంగ్లా బౌలర్లలో రిషద్ హొస్సేన్ మూడు, తస్కిన్ అహ్మద్, తంజీమ్ హసన్, ముస్తాఫిజుర్ తలో రెండు వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 135 పరుగులకే పరిమితమైంది. మహ్మదుల్లా(41బీ 39 బంతుల్లో, 3 సిక్సర్లు) మినహా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, నితీశ్ రెడ్డి చెరో రెండు వికెట్లు, అర్షదీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, అభిషేక్ శర్మ, మయాంక్ యాదవ్, రియాన్ పరాగ్ తలో వికెట్ తీసారు. కాగా, మ్యాచ్ అనంతరం రింకూ సింగ్ మాట్లాడాడు. ఒత్తిడిలో తాను గొప్ప ఇన్నింగ్స్ ఆడటానికి కారణం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్ అని తెలిపాడు. వాళ్లు ఇచ్చిన సలహాతోనే ఇన్నింగ్స్ నిర్మించగలిగానని అన్నాడు. అయితే వారు చెప్పిన కేవలం ఒక్క మాటే అని రింకూ తెలిపాడు. 'స్వేచ్ఛగా ఆడు, ప్రతి బాల్ హిట్టింగ్ చెయ్యి' అని సూచించారని నయా ఫినిషర్ చెప్పాడు. "పరిస్థితులు ఎలా ఉన్నా నా ఆట నన్ను ఆడమని కోచ్, కెప్టెన్ చెప్పారు. జస్ట్.. ప్రతి బాట్ హిట్టింగ్ చెయ్యి అన్నారు. నా సామర్థ్యాన్ని విశ్వసిస్తూ ప్రతి బంతిని బాదాను. గంభీర్ భాయ్ నాకు ఈ స్వేచ్ఛను ఇచ్చాడు. నా బ్యాటింగ్ ఆర్డర్‌పై ఎలాంటి క్లారిటీ ఉండదు. ఏ సమయంలో అయినా రావాల్సి ఉంటుంది. వికెట్లు త్వరగా పడిన సమయంలో నేను క్రీజులోకి వస్తే.. సింగిల్స్, డబుల్స్‌కు ట్రై చేస్తూ చెత్త బంతుల్ని బౌండరీలకు తరలిస్తా" "డెత్ ఓవర్లలో బ్యాటింగ్‌కు వస్తే బౌండరీలు, సిక్సర్లు బాదుతూ వీలైనంతగా ఎక్కువ పరుగులు చేయడానికి ప్రయత్నిస్తా. ఇక నాకెలాంటి ఆందోళన లేదు. మా టీమ్ ఆడే విధానం వల్ల మ్యాచ్ త్వరగా ముగుస్తుంది. గెలవడమే మాకు ముఖ్యం. ఇక రంజీ ట్రోఫీకి సన్నద్ధమయ్యే సమయం నాకు లేదు. అక్టోబర్ 12న ఆఖరి టీ20. కొన్ని రోజులే దొరుకుతున్నాయి. వైట్ బాల్ ఆడిన తర్వాత వెంటనే రెడ్ బాల్ క్రికెట్ ఆడటం అంత సులువుకాదు. లక్నోకు వెళ్లిన తర్వాత నెట్స్‌లో మరింతగా సాధన చేస్తాను. మూడు ఫార్మాట్లకు ఆడే సత్తా ఉంది. అవకాశం వస్తే నిరూపించుకుంటా" అని రింకూ సింగ్ పేర్కొన్నాడు.

# హ్యారీ బ్రూక్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు

ముల్తాన్ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. మొదటి ఇన్నింగ్స్‌లో బ్రూక్ విధ్వంసకర ట్రిపుల్ సెంచరీతో మెరిశాడు. ముల్తాన్ వికెట్‌పై పాక్ బౌలర్లకు బ్రూక్ చుక్కలు చూపించాడు. అతడని ఆపడం ఎవరి తరం కాలేదు. 310 బంతుల్లో 28 ఫోర్లు, 3 సిక్సలతో బ్రూక్ తన తొలి ట్రిపుల్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. బ్రూక్ ప్రస్తుతం 305 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నాడు. అతడితో పాటు సీనియర్ ఆటగాడు జో రూట్(262) డబుల్ సెంచరీ సాధించాడు. రూట్‌తో కలిసి హ్యారీ బ్రూక్ నాలుగో వికెట్ 454 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఇంగ్లండ్ ప్రస్తుతం తొలి ఇన్నింగ్స్‌లో 147 ఓవర్లు ముగిసే సరికి 5 వికెట్ల నష్టానికి 795 పరుగులు చేసింది. ఇంగ్లండ్ ప్రస్తుతం 239 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ దాదాపుగా డ్రా అయ్యే సూచనలు కన్పిస్తున్నాయి.





GS9TV తెలుగు

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811

9703024024


# రిటైర్మెంట్ ప్రకటించిన రఫేల్ నాదల్

టెన్నిస్ దిగ్గజం రఫేల్ నాదల్ ఆటకు వీడ్కోలు పలికాడు. రెండు దశాబ్దాలకు పైగా సుదీర్ఘమైన కెరీర్ ఆడిన నాదల్ గురువారం రిటైర్మెంట్ ప్రకటించాడు. 38 ఏళ్ల ఈ స్పెయిన్ దిగ్గజం వచ్చే నెలలో జరిగే డేవిస్ కప్‌లో చివరిసారిగా బరిలోకి దిగి ఆటకు గుడ్‌బై చెప్పనున్నాడు. రఫేల్ నాదల్ 22 గ్రాండ్ స్లామ్ టైటిళ్లు సాధించాడు. సోషల్ మీడియాలో వీడియోను పోస్ట్ చేసి రఫేల్ నాదల్ ఈ సంచలన నిర్ణయాన్ని ప్రకటించాడు. "మీతో ఓ విషయాన్ని పంచుకోవడానికి వచ్చాను. ప్రొఫెషనల్ టెన్నిస్ నుంచి రిటైర్ అవుతున్నాను. గత కొన్నాళ్లు.. ముఖ్యంగా గత రెండేళ్లు కష్టతరంగా సాగాయి. నేను పరిమితులు లేకుండా ఆడానని నేను అనుకోవట్లేదు" అని రఫేల్ నాదల్ భావోద్వేగంతో పేర్కొన్నాడు. గత కొంతకాలంగా గాయాలతో సతమతమవుతున్న నాదల్ ఈ ఏడాది నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో మూడింట పాల్గొనలేదు. చివరగా ప్యారిస్ ఒలింపిక్స్‌లో బరిలోకి దిగిన నాదల్ నిరాశపరిచాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో సెర్బియా స్టార్ జొకోవిచ్ చేతిలో ఓడి ఇంటిబాట పట్టాడు. కాగా, ఓవరాల్‌గా రఫేల్ నాదల్ 22 గ్రాండ్ స్లామ్స్ టైటిళ్లు సాధించాడు. 14 సార్లు ఫ్రెంచ్ ఓపెన్, రెండు సార్లు వింబుల్డన్, నాలుగు సార్లు యూఎస్ ఓపెన్, రెండు సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్‌లలో ఛాంపియన్‌గా నిలిచాడు. అంతేగాక రఫేల్ నాదల్ 2008 ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించాడు. స్పెయిన్ తరపున అనేక డేవిస్ కప్ విజయాలు, 90 ఏటీపీ టైటిళ్లు గెలిచాడు. బిగ్ త్రీలో..రోజర్ ఫెదరర్, నొవాక్ జకోవిచ్‌లపై నాదల్ అద్భుత పోరాటంతో అపూర్వ విజయాలు సాధించాడు.

# జనవరిలో సెట్స్‌పైకి మహేశ్‌బాబు సినిమా

మహేశ్‌బాబు కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబి29 ఇది ప్రచారంలో ఉంది. భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమా గురించే సినీ ప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చిత్ర రచయిత విజయేంద్ర ప్రసాద్ తాజాగా ఎస్ఎస్ఎంబి29 షూటింగ్ గురించి మాట్లాడారు. 'మాస్టర్ క్లాస్ బై మిస్టర్ విజయేంద్ర ప్రసాద్' అనే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. జనవరి నుంచి మహేశ్ - రాజమౌళి మూవీ షూట్ ప్రారంభం కానుందని చెప్పారు. ఈ కథ రాయడానికి దాదాపు రెండేళ్లు టైమ్ పట్టిందన్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై సినీ ప్రియులు, ముఖ్యంగా మహేశ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించ నున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటి వరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మహేశ్ బాబు విభిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్ ఫిక్స్ అవకాశం ఉందని ప్రచారం.



# వార్2కి తారక్ రెడీ

తారక్ లేటెస్ట్ ఫిల్మ్ 'దేవర' హిట్టవ్వడంతో ఆయన మరింత జోష్‌లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్‌తో పాటు యశ్ రాజ్ ఫిల్మ్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ లోని వార్ 2 సినిమాలో పనిచేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీయార్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో తారక్ –హృతిక్ రోషన్‌కు మధ్యలో భారీ యాక్షన్ ప్యాక్‌డ్ సీక్వెన్సెస్ ప్లాన్ చేస్తున్నారట ఫిల్మ్ మేకర్స్. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధించిన ఓ అప్డేట్ బయటకొచ్చింది.. ఇంతకీ అదేంటంటే..వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే సినిమా మేజర్ పోర్షన్ షూటింగ్ పూర్తయింది. ఎన్టీయార్, హృతిక్ రోషన్ మధ్య జరగనున్న యాక్షన్ ప్యాక్‌డ్ క్లైమాక్స్ ఒక్కటి ఇంకా బాకీ ఉంది. దీంతో వచ్చే ఏడాది నవంబర్‌లో ఈ పార్ట్‌ని చిత్రీకరించడానికి సినీ యూనిట్ సిద్ధమైంది. ప్రత్యేకమైన డైట్‌ని పాటిస్తూ ఇద్దరు హీరోలు కండలు తిరిగిన శరీరాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వీరిద్దరి మధ్య 'హ్యాండ్ టూ హ్యాండ్' ఫైట్ సీక్వెన్సెస్ కూడా ఉండనున్నాయట. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ అవతారమెత్తిన తారక్‌కి ఇది బాలీవుడ్ డెబ్యూ కావడం విశేషం. అసాధారణమైన యాక్టింగ్, పవర్ ఫుల్ డైలాగ్ డిక్షన్, స్టైలిష్ డ్యాన్సులతో సకలవల్లభుడిగా తెలుగు ప్రేక్షకులకు మాత్రమే పరిమితమైన తారక్ ని బాలీవుడ్ తొలిసారి విట్ నెస్ చేయబోతుంది. డైరెక్టర్ ఆయాన్ ముఖర్జీ ఎన్టీయార్‌ని ఎలా ఉపయోగించుకొన్నాడని సర్వత్రా ఆసక్తి నెలకొంది. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా దర్శక నిర్మాత ఆదిత్యా చోప్రా ఇప్పటికే ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్ సినిమాలని ఇన్‌క్లూడ్ చేశాడు. ఫ్యూచర్‌లో టైగర్ 3, ఆల్ఫా, పఠాన్ 2, టైగర్ వర్సెస్ పఠాన్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నాడు.





# 'ఓం శాంతి ఓం'

## విడుదలైనప్పుడు నెగిటివ్ రివ్యూలు

## ఆనాటి అనుభవాలను పంచుకున్న దీపికా పడుకొణె

బాలీవుడ్‌లో నా తొలి చిత్రం 'ఓం శాంతి ఓం' విడుదలైనప్పుడు, కొన్ని నెగిటివ్ రివ్యూలు వచ్చాయి. అందులో ఒక రివ్యూ నన్నెంతో బాధించింది. నా పని నేను పూర్తిస్థాయిలో చేసేలా చేసింది. నా యాస, మాట తీరు, ప్రతిభ, సామర్థ్యాల గురించి అందులో చర్చించారు. ఆవిధంగా నన్ను నేను మార్చుకున్నానని బాలీవుడ్ నటి దీపికా పదుకొణె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇందులో తన కెరీర్ గురించి మాట్లాడారు. కెరీర్ ఆరంభంలోనే తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని చెప్పారు. ముఖ్యంగా తన తొలి సినిమా 'ఓం శాంతి ఓం' రిలీజ్ అయ్యాక.. అందులో తన మాట తీరు చూసి చాలామంది తీవ్ర విమర్శలు చేశారని చెప్పారు. ఆ సినిమాకు వచ్చిన రివ్యూలు చదివి.. తనని తాను ఎంతో మార్చుకున్నానని తెలిపారు.' నెగిటివ్ రివ్యూలు కూడా ఒక్కోసారి మనకు మంచే చేస్తాయి. దానిని మనం తీసుకునే విధానంలో ఉంటుంది' అని ఆమె చెప్పారు. షారుక్ ఖాన్ కథానాయకుడిగా నటించిన 'ఓం శాంతి ఓం'లో దీపిక పాత్రకు వేరే నటి డబ్బింగ్ చెప్పింది. దీపిక లుక్స్‌తో ఆ వాయిస్‌కు ఏమాత్రం పొంతన కుదరలేదని అప్పట్లో పలువురు విశ్లేషకులు పేర్కొన్నారు. 'ఐశ్వర్య' అనే కన్నడ చిత్రంతో నటిగా తెరంగేట్రం చేసిన దీపికా పదుకొణె.. 'ఓం శాంతి ఓం'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. అనంతరం ఆమె బాలీవుడ్‌లోనే సెటిల్ అయ్యారు. అగ్ర, యువ హీరోల చిత్రాల్లో యాక్ట్ చేసి స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నారు. బాలీవుడ్ నటుడు రణ్‌వీర్‌సింగ్‌ను వివాహం చేసుకున్న ఆమె.. ఇటీవల పాపకు జన్మనిచ్చారు. ఆమె నటించిన 'సింగమ్ అగైన్' విడుదలకు సిద్ధంగా ఉంది. రోహిత్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో దీపిక పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 1న ఇది విడుదల కానుంది.












Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written